కార్యకర్తలకు అండగా ఉంటా

● పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి

బాధితురాలిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

గండీడ్, మార్చి 26: బీఆర్ఎస్ కార్యకర్తలకు తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి తెలిపారు. మండలంలోని చిన్నవార్వల్‌కు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మోహన్‌రెడ్డి సతీమణి, జంగం డ్డెపల్లికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు ఆనంద్ తల్లి అనా రోగ్యాలతో మహ బూబ్‌నగర్ దవాఖానలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే దవా ఖానలకు వెళ్లి వారిని పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి మెరు గైన వైద్యం అందించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జె డ్పీటీసీ శ్రీనివా స్‌రెడ్డి, నాయకులు రాజ్‌కుమార్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి, నర్సింహు లు, తిరుమల్‌రెడ్డి పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

బాలానగర్ (రా జాపూర్), 26: మండలంలోని రాయపల్లిలో బుధవారం సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.10ల క్షతో సీసీ రోడ్లు నిర్మిస్తున్నట్లు ఎంపీవో వెంకట్రా మ మలు తెలిపారు. మాజీ సర్పం చలు నర్సింహులు, గంగాధర్ పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎ స్‌కు నెలా ఖరు తుదిగడువు

● కలెక్టర్ విజయేందిరబోయి

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 26: ఎల్ఆర్ఎ స్‌కు ఈ నెలా ఖరు వరకు మాత్రమే గడువు అని కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. 2020లో దర ఖాస్తు చేసుకున్న లేఅవుట్ యజమానులు, డెవలపర్లు, ప్లాట్ల యజమానులు ఈనెల 31లోగా ఫీజు చెల్లించి ప్రభుత్వం కల్పిస్తున్న 25శాతం రాయితీ సదుపాయాన్ని సద్వినియోగం చేసు కోహాలన్నారు. గడువు పొడి గింపు ఉండదని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అనుమతులు ఇవ్వడం జరుగు తుందన్నారు. నిషేధిత స్థలం చెరువు, కుంట కింద లేకుంటే ప్లాట్ల యజమాని ఫోన్‌కు నేరుగా ఎంత డబ్బులు కట్టాలో సమాచారం వెళ్తుందన్నారు. ఎల్ఆర్ఎస్ ఉంటే ప్లాట్లకు రక్షణ ఉంటుందన్నారు. ఎవరూ ఆక్ర మిం చుకోవ డానికి అవకాశం ఉండదన్నారు. అదేవిధంగా లే అవుట్ ప్లాట్ల ప్రాంతాన్ని మున్సిపాలిటీ ద్వారా అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందన్నారు. భవిష్యత్‌లో ప్లాట్లు అమ్ము కోవాలనుకున్న ఎల్ఆర్ఎస్ ఉన్న ప్లాట్లకు మంచి డిమాండు ఉంటుందని తెలిపారు. ఏమైనా సందేహాలుంటే వివరాల కోసం కలెక్ట రే‌ట్‌లో ఏర్పాటు చేసిన ఫోన్ నం.08542-241165, మహ బూబ్‌నగర్ నగర పాలక సంస్థ హెల్ప్ లైన్ నెంబరు 7093911352ను సంప్రదించవ చ్చని తెలిపారు. టోల్ ఫ్రీ ద్వారా ప్రతిరోజు ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు సమాచారం పొందవ చ్చన్నారు. ఎల్ఆర్ఎస్ దర ఖాస్తు దారులు http://lrs.telangana.gov. in వెబ్‌సైట్ లాగిన్ ద్వారా కూడా ఫీజు చెల్లించవ చ్చని పేర్కొన్నారు.

పరీక్ష రాస్తున్న విద్యార్థులను పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి

పరీక్షా కేంద్రాల భద్రత పకడ్బందీగా ఉండాలి

మిడ్జిల్, మార్చి 26: పరీక్షా కేంద్రాల వద్ద భద్రతను పకడ్బందీగా నిర్వ హించాలని, ఎట్టి పరిస్థి తుల్లో ఇతరులను కేంద్రంలోకి అనుమతించొద్దని కలెక్టర్ విజయేదిర బోయి సూచించారు. మండల కేంద్రంలోని చైతన్య భారతి హై స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాలను కలెక్టర్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు, పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలను చీఫ్ సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్లు అనుమతి లేదని చెప్పారు. కేంద్రాల పరిధిలో జిరాక్స్ కేంద్రాలు మూసి ఉంచాలని, పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి పరీక్షలు సవ్యంగా జరిగేలా చర్యలు తీసు కోహాలని ఆదేశించారు. వేసవి దృష్ట్యా వైద్య, ఆరోగ్య సిబ్బంది ప్రాథమిక చికిత్స మందులతోపాటు ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్‌లు సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం సిద్ధం చేస్తున్న నిర్వాహకులతో మాట్లాడారు. విద్యార్థులకు నాణ్య మైన ఆహారం అందించాని సూచించారు.

రాష్ట్ర యూనివర్సిటీలపై కేంద్ర ఆజమాయిషీ సరికాదు

● పాలమూరులో కొత్తగా సెంట్రల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి
● పీయూ వైస్ చాన్స్‌లర్ శ్రీనివాస్

పీడీఎస్‌యూ సదస్సులో మాట్లాడుతున్న వైస్‌చాన్స్‌లర్ జీఎన్ శ్రీనివాస్

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 26 : రాష్ట్ర ప్రభుత్వ నిధులతో సేకరించిన భూముల్లో భవనాలు నిర్మించి సమర్థవంతంగా నిర్వహిస్తున్న యూనివర్సి టీలపై అధికారం, ఆధిపత్యం రాష్ట్ర ప్రభుత్వానికే ఉండాలని కేంద్రం ఆజమాయిషీ సరికాదని పాలమూరు యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ జీఎన్ శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సి టీ స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే యూజీసీ నూతన నిబంధనలను వ్యతిరేకిస్తూ బుధవారం పీడీఎస్‌యూ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పవన్‌కుమార్ అధ్యక్షతన పీయూలో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజ రై పీయూ వీసీ మాట్లాడుతూ కేవలం హైదరా బాడ్‌లో పరిమిత మైన యూనివర్సిటీ విద్యను గతంలో ప్రభుత్వం జిల్లాల్లోనూ ఉన్నత విద్య అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఉమ్మడి మహ బూబ్‌నగర్‌లో పాలమూరు యూనివర్సిటీ, కరీంనగర్‌లో శాతవాహన ఇలా తెలంగాణ, మహా త్మాగాంధీ తదితర యూనివర్సి టీలు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఈ విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు రైతులు తమ భూములను త్యాగం చేశారన్నారు. స్థానిక ప్రజల అవసరాలకు, స్థానికతకు అనుగుణంగా ఉండాలనే లక్ష్యం తోనే వీటిని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. అందుకు అనుగుణంగానే భవనాలు నిర్మించి, కోర్సులు ఏర్పాటు చేసి సమర్థవంతంగా కొనసా గిస్తుందన్నారు. కేంద్రం రాష్ట్ర యూనివర్సిటీ విద్యను ఆధీనంలోకి తీసుకునే దానికంటే కొత్తగా సెంట్రల్ యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తే స్వాగతిస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్నత విద్య ఉండాలంటే .. కేంద్ర ప్రభుత్వం మహబూ బ్‌నగర్ లాంటి వెనుక బడిన జిల్లాలో కొత్తగా సెంట్రల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. యూనివర్సి టీల్లో ఇన్‌టేక్ పెంచి అందుకు అనుగుణంగా నిధులు కేటా యించాలని అప్పుడే పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందన్నారు. సదస్సులో యూనివర్సిటీ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ మధుసూదన్ రెడ్డి పొలిటికల్ సైన్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ నాగం కుమారస్వామి, పీడీఎస్‌యూ జాతీయ కార్యవర్గ సభ్యులు విజయకన్నా, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వెంకట్‌రెడ్డి, సాంబ, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పవన్‌కుమార్, ప్రముఖ కళాకారుడు రాజారాంప్రకాశ్, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు బత్తినిరాము, మీసాల గణేశ్, అంజి పాల్గొన్నారు.

వైద్యసిబ్బంది అందుబాటులో ఉండాలి: డీఎంహెచ్‌వో

ఊట్కూర్, మార్చి26: వైద్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటూ రోగులకు సకాలంలో వైద్య చికిత్సలు అందించాలని డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి సూచించారు. బుధవారం ఊట్కూర్ ప్రభుత్వ దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేశారు. దవాఖానలో రోగులకు అందు తున్న వైద్యసేవల గురించి ఆరా తీశారు. ప్రభుత్వ దవా ఖానపై రోగులకు నమ్మకం కలిగేలా వైద్యసిబ్బంది సేవలందిస్తేనే తగిన గుర్తింపు ఉంటుందని సిబ్బందికి సూచించారు. దవాఖానలో ప్రసవాల సంఖ్యను పెంచాలని, వేసవి సందర్భంగా ప్రజలు వడ డెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు పాటించేందుకు అవగాహన కల్పించాలని, ఔట్ పేషంట్లపై మర్యాదగా మసులుకొని అవసరమైన మందులను అందజేయాలని ఆదేశించారు. మందులు, సిబ్బంది రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యురాలు సంతోషి, స్టాఫ్‌నర్సులు రాజ్యశ్రీ, సౌందర్య, ఫార్మసిస్టు ప్రభాకర్, టెక్నీ షియన్ సత్యనారాయణ, ఏఎన్ఎంలు గోవిందమ్మ, కవిత పాల్గొన్నారు.

శిశువులకు సురక్షితమైన వైద్యం అందించాలి

మహ బూబ్‌నగర్, మార్చి 26: ప్రభుత్వ దవాఖానకు వచ్చే అప్పుడే పుట్టిన శిశువులకు సుర క్షిత మైన వైద్య సేవలు అందించాలని జనరల్ దవాఖాన సూపరింటెండెంట్ సంపత్ కుమార్‌సింగ్ తెలిపారు. మెడికల్ కళాశాల పీడీ యాట్రిక్ విభాగం, నేషనల్, నియో నాటోలజీ ఫోరం రాష్ట్రశాఖ ఆధ్వర్యంలో జనరల్ దవాఖానలో బుధవారం నిర్వ హించిన శిశుస్వస్థ (నవజాత శిశువుల రక్షణకు) శిక్షణ కార్య క్రమాన్ని సూపరింటెం డెంట్ ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డారు. కార్యక్రమంలో 47 మంది స్టాఫ్‌నర్సులు, వైద్య విద్యార్థులు, పీడియాట్రిక్, గైనిక్ శిక్షణ పొందారు. కార్యక్రమంలో పీడి యాట్రిక్ విభాగాధిపతి సురేశ్, అనస్థేషియా విభాగాధిపతి మాధవి, డాక్టర్లు శ్రీలత, రంజిత్, శరణ్, కిషన్, సందీప్, విజయ్, శ్రీపాల్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆల్బీన, కరుణ, దవా ఖాన సిబ్బంది పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలతో విద్యనభ్యసించాలి

జడ్చర్లటౌన్, మార్చి 26: ప్రతి విద్యార్థి భవి ష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని ఉన్నత లక్ష్యాలతో విద్యనభ్యసించాలని జడ్చర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సుకన్య సూచించారు. జడ్చర్లలోని డాక్టర్ బి.ఆర్.ఆర్ డిగ్రీ కళాశాలలో కేరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హాజరై మాట్లాడారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసి వారి భవిష్యత్‌కు పునాది వేయాల్సి ఉంటుందన్నారు. భవిష్యత్‌లో ఉప యోగపడనున్న అంశాలను గుర్తించి వాటిపై దృష్టిసారించాల్సినవసరం ఉందన్నారు. అంతకు ముందు కేరీయర్ కన్సల్ట్ ముఖ్య కార్యనిర్వహణాధికారి రోహితశర్మ మాట్లా డారు. డిగ్రీ తర్వాత గ్రూప్స్, సివిల్స్, రైల్వే ఉద్యోగాలకు పోటీపడి విజయం సాధించాలని సూచించారు. ఇందుకు తమ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇస్తామన్నారు. అనంతరం కేరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు మౌనిక, విజ్ఞ, ఆంజ నేయులు, రాము గా డు సర్టిఫికెట్లను అంద జేశారు. కార్య క్రమంలో కేరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ రాఘవేం ద్ర రెడ్డి అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

● పేట కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణ పేట టౌన్, మార్చి 26: జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 20 నుంచి 26వ తేదీ వరకు నిర్వహించే సార్వత్రిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని నారాయణపేట కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులకు సూచించారు. బుధవారం కలెక్ట రే‌ట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. జిల్లాకేంద్రంలో మొత్తం 8 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పదో తరగతికి సంబంధించి మూడు కేంద్రాల్లో 600 మంది విద్యార్థులకు, ఇంటర్‌కు సంబంధించి ఐదు కేంద్రాల్లో 990 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారని తెలిపారు. ఆయా పరీక్షా కేంద్రాలను విద్యాశాఖ అధికారులు పర్యవేక్షించి ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు నిర్వహిస్తామని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ తెలిపారు. సమావేశంలో డీఎస్పీ లింగయ్య, విద్యాశాఖ ఆర్డినేటర్ శ్రీనివాసులు, వైద్యాధికారి సౌభాగ్యలక్ష్మి, డీఐఈవో సుదర్శన్‌రావు డీపీవో కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మట్లాడుతున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

నిబంధనలను అనుగుణంగానే..

ప్రభుత్వ నిబంధనలకు అనుగు ణంగా లేఅవుట్లకు అనుమ తులు మంజూరు చేసినట్లు కలెక్టర్ సిక్తా పట్నాయక్ పేర్కొన్నారు. బుధవారం కలెక్ట రే‌ట్‌లో జిల్లా లేఅవుట్ కమిటీ సమావేశం నిర్వ హించి కలెక్టర్ మాట్లా డారు. లే అవుట్ల అనుమతుల జారీలో అధికారులు అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలను నివారించాలి

అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. కలెక్ట రే‌ట్‌లోని వీసీ హాల్‌లో రోడ్డు సేఫ్టీ సమా వేశంలో ఎస్పీ యోగేశ్ గౌతమ్‌తో కలిసి పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత

● మహబూబ్‌నగర్ ఏఎస్పీ రాములు

మహ బూబ్‌నగర్ , మార్చి 26: మాదకద్రవ్యాల నిర్మూలనను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసు కోహాలని మహ బూబ్‌నగర్ అదనపు ఎస్పీ రాములు అన్నారు. బుధవారం మెడికల్ కళాశాలలో వైద్య విద్యార్థులకు మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాలతో సమాజంలో పెరుగు తున్న అనా రోగ్య సమస్యలు, నేరాలు, కుటుంబాల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపుతున్న నేపథ్యంలో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సును జ్యోతి ప్రజ్వల్వన చేసి పోస్టర్ విడుదల చేసి మాదకద్రవ్యాలపై ప్రతిజ్ఞ స్వీకరణ చేశారు. సమాజంలో మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వం, పోలీసులు, విద్యాసంస్థలు, తల్లిదండ్రులు, సామాజిక సేవా సంస్థలు సమిష్టిగా కృషి చేయాల్సిలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారి జరీన, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేశ్వర్ రెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ సంపత్‌కుమార్, డీఎస్పీ వెంక ట్రేశ్వర్లు, టీజీఎన్ఏబీ డీఎస్పీ బుచ్చయ్య, వర్టికల్ డీఎస్పీ సుదర్శన్, వైద్య కళాశాల డైరెక్టర్ రమేశ్, వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి, కిరణ్మయి, మహబూ బ్‌నగర్ రూరల్ సీఐ గాంధీనాయక్, ఎస్సై విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ విడుదుల చేస్తున్న అధికారులు

బీసీ రిజర్వేషన్లు కల్పించాకే డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టాలి

జడ్చర్ల టౌన్, మార్చి 26: చట్టస భల్లో బీసీ రిజ ర్వేషన్లు కల్పించాకే డీలి మిటేషన్ ప్రక్రియ చేపట్టాలని బీసీ జాగృతిసేన రాష్ట్ర అధ్య క్షుడు కృష్ణయాదవ్ అన్నారు. స్థాని ఎమ్మార్సీ ఆవర ణలో బుధవారం నిర్వ హించిన బీసీ జాగృతి సేన ముఖ్య నాయకుల సమా వేశంలో ఆయన మాట్లా డారు. చట్టస భల్లో బీసీ రిజ ర్వేషన్లు కల్పించాలని దశాబ్దాలుగా ఉద్యమకారులు, మేధా వులు, విద్యావంతులు పోరాడుతున్నా.. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన ఏ రాజకీయ పార్టీ పట్టిం చకోవడం లేదన్నారు. ఇప్పటికైనా కేంద్రం బీసీ గణన చేపట్టి చట్టస భల్లో బీసీ రిజ ర్వేషన్లు కల్పిస్తూ పార్ల మెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టిన తర్వాతే డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు బీసీ జాగృతి సేన ఆధ్వర్యంలో పెద్దఎ త్తున ఉద్యమాన్ని చేప ట్టేందుకు సిద్ధమవ్వాలని పిలు పునిచ్చారు. కార్య క్రమంలో బీసీ జాగృతి సేన నాయకులు నిరంజన్, నర్సిం హులు, విజ య్‌కుమార్, శేఖర్, గోపాల్, శివ రా మలు, రఘు, శ్రీనివాసులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి నెట్ బాల్‌కు టీజీఎంఆర్ఎస్ విద్యార్థులు

జడ్చర్ల, మార్చి 26: జాతీయస్థాయిలో ఈనెల 28నుంచి ఏప్రిల్ 1వరకు నిర్వ హించే జాతీయ స్థాయి 1వ సబ్ జూనియర్ మిక్స్‌డ్ నెట్‌బాల్ పోటీలకు జడ్చర్లకు చెందిన తెలంగాణ మైనా ర్టీగురుకుల పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ పారిజాత, పీఈటీ మహ మ్మద్ ఖా జాఖన్ తెలిపారు. నెట్‌బాల్ పోటీలకు పాఠశాలకు చెందిన విద్యార్థులు 9వ తరగతికి చెందిన ఎండీ ఖాజ, ఎండీ ఆరీఫ్, అజ్‌మత్, 8వ తరగతికి చెందిన వి.సాయికుమార్, వంశీ ఎంపికైనట్లు తెలిపారు. వీరంతా ఈనెల మార్చి 28నుంచి ఏప్రిల్1వ తేదీ వరకు హర్యానాలో నిర్వహించే జాతీయ స్థాయి 1వ సబ్‌జూనియర్ మిక్స్‌డ్ నెట్ బాల్ పోటీల్లో పాల్గొననున్నారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యా యులు అభినందించారు. కార్య క్రమంలో వార్డెన్ మహ్మద్ దస్తగీర్, ఉపాధ్యాయులు మునవర్‌సుల్తానా, అమీర్‌బాబ, వెంకటేశ్, మురళి, సుష్మిత, నజియా తదితరులు ఉన్నారు.

జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

బైక్‌లు ఢీకొని ఇద్దరికి గాయాలు

నవా బ్‌పేట, మార్చి 26: తీగల్‌పల్లి గేట్ వద్ద ఎదు రెదురుగా వస్తున్న రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ఘటనలో కారుకొండకు చెందిన చాకలి విష్ణు, చంద్రకుమార్‌కు గాయా లైనట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. కారుకొండకు చెందిన విష్ణు, చంద్రకుమార్ పని నిమిత్తం జిల్లా కేంద్రానికి వెళ్తుండగా.. జిల్లా కేంద్రం నుంచి నవా బ్‌పేట వైపు వెళ్తున్న గుర్తు తెలియని వ్యక్తి బైక్ తీగల్‌పల్లి గేట్ వద్ద ఎదురెదురుగా ఢీకొనడంతో ఇద్దరు గాయపడినట్లు తెలిపారు. క్షతగాత్రులను జిల్లా దవా ఖానకు తరలించి కేసు నమోదు చేశారు.

కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం

● అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్

హన్వాడ, మార్చి 26: ప్రస్తుత సమాజంలో విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో ఉప యోగపడుతుందని అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు. బుధవారం మండలంలోని సల్లోనిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల పరిజ్ఞానం పెంపొందించేందుకే కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి రోజూ విద్యార్థులకు కంప్యూటర్‌పై అవగహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యా యులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతి పాఠశాలలో కంప్యూర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంఈవో గోపాల్‌నాయక్, ఏఎంవో శ్రీనివాస్, హెచ్ఎం మధులత, సీఆర్‌పీ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలకనుగుణంగా నైపుణ్యాలు

● పీయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి

మహ బూబ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 26: పరిశ్రమలకు అనుగుణంగా నైపుణ్యాలు పెంపొందిం చకోవాలని పీయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి సూచించారు. బుధవారం పాలమూరు యూనివర్సిటీ పీజీ కళాశాల సెమినార్ హాల్‌లో లారస్ ల్యాబ్, పీయూ ప్లేస్‌మెంట్ సెల్ సంయుక్తంగా నిర్వహించిన ప్రాంగణ ఎంపికలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం ప్లేస్‌మెంట్ అధికారి అర్జున్‌కుమార్ మాట్లాడుతూ.. 80మంది క్యాంపస్ ప్లేస్‌మెంట్‌కు హాజర య్యారని, రాత, మౌఖిక పరీక్షలో ప్రతిభ కనబర్చిన విద్యార్థుల సెలెక్షన్ లిస్టును త్వరలో ప్రక టిస్తామని తెలిపారు. కార్యక్రమాల్లో లారస్ ప్రతినిధులు ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ విభాగాధిపతి, పీయూ పీఆర్వో తదితరులు పాల్గొన్నారు.

గుండె మార్పిడి చికిత్స విజయవంతం

● నిమ్స్ నుంచి డిశ్చార్జి అయిన జక్లేర్ యువకుడు

డిశ్చార్జి అవుతున్న అనిల్‌కుమార్

ఊట్కూర్, మార్చి 26: మక్తల్ మండలంలోని జక్లేర్‌కు చెందిన 19 ఏళ్ల యువకుడు అనిల్ కుమార్‌కు హైదరా బాద్‌లోని నిమ్స్ వైద్యులు గుండె మార్పిడి శస్త్ర చికిత్స ద్వారా పునర్జన్మను ప్రసాదించారు. గ్రామానికి చెందిన పూజారి వెంకటేశ్, శంకరమ్మ దంపతుల కుమారుడు అనిల్‌ను గుండె వ్యాధితో డిసెంబర్ 3న నిమ్స్‌లో చేర్పించారు. యువకుడి పరిస్థితి విషమిం చడంతో గుండె మార్పిడి తప్పనిసరి అని వైద్యులు సూచించారు. యువకుడి కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకొన్న పులిమామిడి మాజీ సర్పంచ్ చిన్న సూరయ్యగౌడ్, రాజేం ద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి సహకారంతో సీఎం సహాయ నిధితో బాధితుడికి రూ.35 లక్షల ఎల్వోసీ అందేందుకు కృషి చేశారు. నిమ్స్ ప్రముఖ గుండె వైద్య నిపుణులు అమ్రేశ్, గోపాల్, USA వైద్య బృందం పర్య వేక్షణలో మార్చి 8న గుండె మార్పిడి చికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. వైద్యుల పర్యవేక్షణ అనంతరం బుధవారం అనిల్ కుమార్‌ను డిశ్చార్జి చేశారు. గుండె మార్పిడి చేసిన వైద్య బృందానికి స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

కాటన్ ప్రాసెస్ యూనిట్ల తనిఖీ

భూత్పూర్, మార్చి 26: మండలంలోని కాటన్ ప్రాసెస్ యూనిట్లను వ్యవసా యాధికారులు రెండు రోజులుగా పరిశీలిస్తున్నారు. బుధవారం వసంత్ ప్రాసెస్, సుదివ్య, మావాసన్, సికాప్స్, ఆద్య ప్రాసెసింగ్, పాల ములు, విశాల్, గోపికృష్ణ యూనిట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మురళీధర్ మాట్లాడుతూ సీజన్ ప్రారం భులో డీఏవో ఆదేశాల మేరకు యూనిట్లను పరి శీలించినట్లు తెలిపారు. ముఖ్యంగా హెచ్‌టీ పరీక్షలను నిర్వహించామన్నారు. రికార్డులు, స్టాక్ బోర్డు, డీసీ, లాట్ నెంబర్లకు సంబంధించిన వివరాలను పరిశీలించినట్లు తెలిపారు. కార్యక్రమం టలో డీఏవో వెంకటేశ్, ఏడీఏలు యశ్వంత్‌రావు, ఆంజ నేయులు గౌడ్, వ్యవసా యాధికారులు బ్యూల, గోపి పాల్గొన్నారు.

ప్రభుత్వం మెడలువంచి సాధించారు

మహబూ బ్‌నగర్ అర్బన్, మార్చి 26: పంచాయతీ కార్మికులు పోరాటం చేసి ప్రభుత్వం మెడలువంచి బకాయి జీతాలు సాధించుకున్నారని సీఐటీయూ నాయకులు, జీపీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి కురుమూర్తి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్‌గౌడ్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 25న చలో హైదరాబాద్ కార్య క్రమం చేపట్టడంతోనే ప్రభుత్వం మేలు కొని గ్రీన్ ఛానల్‌తో పంచాయతీ వర్కర్ల బకాయి జీతాలు రూ.149 కోట్లు విడుదల చేసిందని ఆరో పించారు. విడుద లైన జీతాలు మేనెల నుంచి నేరుగా కార్మికుల ఖాతాల్లో జమవుతున్నట్లు తెలిపారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేకుంటే ఏప్రిల్ 19వ తేదీన మరో సమ్మెకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

అందరికీ సమాన హక్కు

దామర గ్ద, మార్చి 26: మండంలోని క్యాతన్‌పల్లి, బాపన్‌పల్లిలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతి గౌడ్ మాట్లాడారు. కార్యక్రమంలో విస్తరణ అధికారి గోపాల్, పంచాయతీ కార్యదర్శి బిందు, ఏఎస్ఐ అరుణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

బాలానగర్ (రా జాపూల్), మార్చి 26: రాజా పుల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కుత్నేపల్లి శివారు వాగులోంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను బుధవారం మధ్